వ 62997

# నాంది

– తుర్లపాటి లక్ష్మి

అది నవంబర్ నెల చలికాలము వచ్చింది కాని ఇంకా చలి ఉధృతం కాలేదు. నవంబరు 5న మా దగ్గరకు కొంత మంది ఉపాధ్యాయులు కొన్ని కరపత్రాలు, చందా పుస్తకాలను తీసుకు వచ్చారు. నేను వాళ్ళు ఏర్పాటు చేసిన సంఘంలో సభ్యున్నే కాని వాళ్ళు నిర్వహించే ప్రతి కార్యక్రమానికి హాజరు అవటం కాని, లేక చురుకుగా పాల్గొనటం కాని చేసేవాన్నికాదు. వాళ్ళు ఎంతో శ్రద్ధతో కరపత్రంలో ప్రోగ్రాం వివరాలు ఇచ్చారు. యధాలాపంగా వాటిని చూస్తున్నాను. 2వ శనివారం, ఆదివారం సభలు. అందులో 2వ శనివారం మధ్యాహ్నం ప్రోగ్రాంలో " పర్యావరణం - దాని ప్రభావం " అన్న అంశంపై ఉపన్యాసం అని వుంది. నా కళ్ళు రెండు రోజుల కార్యక్రమాన్ని పరిశీలించనప్పటికి. ఆ ప్రోగ్రాం మీదనే దృష్టి నిలిచిపోయింది. ఎందుకంటే వాతారణ కాలుష్యం పెరిగిపోవటం, నివారణ అన్న విషయాలపై నాకు శ్రద్ధ ఎక్కువ. ఒక ప్రొఫెసర్ ఒక విషయం మీద వివరణకు వస్తున్నాడంటే అతను ఎంతో కృషి చేసి ఉండాలని నా అభిప్రాయం. వాళ్ళు ఎన్నో విలువైన పుస్తకాలు చదివి, మన కోసం ప్రత్యేకంగా తయారయి వస్తారు కాదా ! ' ఒక ఉపన్యాసం వింటే ఎన్నో విలువైన పుస్తకాలు చదివినంత ప్రయోజనం' అనుకుంటూ 'ఈ సారి ఎట్టి పరిస్థితులలోనయినా వెళ్ళాలి అని నిర్ణయించుకున్నాను'.

2వ శనివారం రానే వచ్చింది. ఒక డ్రస్సు బ్యాగులో పెట్టుకుని బయలు దేరాను. ఎందుకంటే భోజనాలు అక్కడే ఏర్పాటు చేస్తారట. అనుకోకుండా మధ్యాహ్నం వున్నా నాకిష్టమైన 'పర్యావరణం' టాపిక్ ప్రొద్దునే పెట్టారు. అతను ఒక విషయం చెపుతుంటే 'మన మసలు ఎంత అజ్ఞానంలో వున్నామో' అని అన్పించింది. అతను చెప్పేటప్పుడు ఎక్కడా ఇంత శబ్దం లేదు. అందరూ చాలా శ్రద్ధగా వింటున్నారు. వారి ముఖాలలో రాబోయే భవిష్యత్తు ఎలా వుంటోందా ? అన్న భయం కనిపిస్తోంది.

నేను ఇలా నిస్తేజంగా వుండటం ఏం బాగానిపంచలేదు. అయినా ఇంతకు ముందు కూడా ఈ విషయంలో నేను మా వూళ్ళో కొంత కృషి చేసాను.

మా వూరు చిన్న పల్లెటూరు అక్కడ అన్నీ చిన్న, చిన్న పెంకుటిళ్ళు, గుడిసెలు దగ్గర దగ్గర 7,8 మంచి డాబా ఇండ్లు వుంటాయి. రోడ్లు అసలు శుభ్రంగా వుండవు. అందరిళ్ళముందు చెత్తనీ, అక్కడొక చెత్తకుండని గ్రామ పంచాయితీ వాళ్ళు పెట్టారు. అక్కడ అందరూ చెత్త పోసిపోసి దాదాపు ఒక ఫర్లాంగు వరకు చెత్త పేరుకు పోయింది. ఒక్కొక్కరు అంత దూరం వెళ్ళలేక దాన్ని ఇంకా కొద్దిగా ముందుకు, ఇంకా కొద్దిగా ముందుకు తెస్తున్నారు. దుర్గంధం, కంపు, వాసన దాని దగ్గర అన్ని పందులు, కుక్కలు ఎప్పటికి వుంటాయి. కాళ్ళతో ఆ చెత్త నంతటినీ విసురుతుంటాయి. అంతెందుకు ! కొందరిళ్ళముందు చిన్న చిన్న మోరీలు, కొందరిళ్ళముందు అసలు నీరు పోవటానికి మార్గమే వుండదు. అంట్లు తోమిన నీరు, బట్టలుతికిన నీరు ఒకే దగ్గర చేరి నల్లగా మారిపోయి ఎంత అసహ్యంగా వుంటుంది. మనం ఆ ప్రక్కనుండి నడిస్తే ఆ మురికి నీటి చల్లదనానికి కుక్కలు, పందులు తమ పిల్లలతో అక్కడే పండుకుని తన్మయంగా పైకి చూస్తుంటాయి. ఇక ఎలుకలు, పందికొక్కులు సంగతి చెప్పేపనిలేదు. అంతేనా ! రోడ్డుకి రెండు ప్రక్కల మోరీల దగ్గర ఎంతోమంది పిల్లలు పైఖానాలకు పోతుంటారు. ఎంత అసహ్యంగా వుంటాయంటే తినేముందు అవి జ్ఞాపకం వస్తే కడుపులో దేవినట్టుగా, కలచినట్టుగా వుంటుంది. అంతా కక్కొచ్చినట్టుగా వుంటుంది. ఇక తినాలనే అనిపించదు.

ఇంతకుముందే చాలాసార్లు వూర్లో చెప్పిచూసాను ఏంటమ్మ! ఈ విధంగా చెత్తపోస్తారు. కొంత ముందుకెళ్ళి పోయొచ్చు కదా ! అని ఒక్కరికి కాదు ఎంతోమందికి చెప్పాను.

కొందరిది నిర్లక్షమైన చూపు, కొందరిది 'ఎవరికి పట్టినది, వీడికెందుకు' అని, కొందరిది "వీడికేమి పనిలేనట్టుందే" అని కొందరసలు వినపడనట్లే వెళ్ళి చెత్తపోసిరావటమో, చెప్పి, చెప్పి విసిగిపోయాను.

మావూరికి ఒకేఒక బోర్ వుంది. అక్కడే అందరూ తెల్లారి లేచిన దగ్గర్నుండి, ఒకామే బోలెలు అన్ని అక్కడకు తీసుకొచ్చి బోరింగు ప్రక్కనే కడుగుతుంది. అక్కడి పళ్ళాల్లోని అంట్లు, మిగిలిన చద్ది అన్నం, పాచిపోయిన కూరలు, పప్పులు, మిగిలిన నీళ్ళు, తోము బూడిద, కడిగిన మురికి నీరు అక్కడంతా చండాలం. వేరొకరు నోటోలో బొగ్గువేసుకుని కసా పిసా నములుతూ వుమ్ముతూ అక్కడే ' హక్ హక్ ' అంటు ముఖం కడగటం. ఒకామే బట్టలుతకటం, ఒకామె పిల్లలకి స్నానం చేయించటం ఎంత అసహ్యంగా వుంటుందో. ఏవమ్మా ! రెండు బిందెలు ఎక్కువ తీసుకోరాద ? అన్ని పనులు ఇక్కడే చేయాల అంటే వినరు. ఎవరికీ తలకెక్కదు. ఇలా అన్ని విషయాల్లోను చెప్పి, చెప్పి వూరుకున్నాను.

కాని ఈ రోజు అడవులు నరకటం వలన, కర్మాగారాలు నిర్మించటం వలన, పరిసరాల అశుభ్రత వలన, ప్రాజెక్టులు కట్టడం వలన వాతావరణ వాలుష్యం ఎలా పెరిగిపోతుందో స్పష్టంగా తెలుసుకున్నాను.

అతను తన ప్రసంగాన్ని చివరిగా ముగిస్తూ ఇది ఎవరో చేసేది కాదు. ఈ కాలుష్యాన్ని నిర్మూలించాలంటే, పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలంటే ప్రతి ఒక ప్రాంతంలో ఎక్కడ వాళ్ళక్కడ ఉద్యమించాల్సిన అవసరం ఎంతో వుంది. దానికి మీరు ముందుకు వచ్చి, నాయకత్వం వహించి ఈ విషయంలో ఏ మాత్రం జ్ఞానం లేని అమాయక ప్రజలను ఉద్ధరించాల్సిన అవసరం వుంది. అప్పుడే ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోగలుగుతాం అని ముగించాడు.

నాకు పేద ప్రజలను, ఏమాత్రం వసతులు లేని పల్లె ప్రజలపై అలిగి, విసుక్కుని నా ఆశయాన్ని మానుకోవటం కన్నా, ఆలస్యంగా నయినా ఓపికతో వారికి అర్థమయ్యేలా, నచ్చేలా చెప్పి వారిని ఈ ఉద్యమం వైపు మరలించి ఒక శక్తిగా మార్చి ప్రభుత్వానికి ప్రజల అభిప్రాయాన్ని మన్నించటం తప్ప వేరే మార్గం లేకుండా చేయాలన్పించింది.

మొదట మా వూరిలోనే అమలు చేద్దామనిపించింది. ఒక నెల రోజుల లీవు పెట్టుకుని మా వూరు వెళ్ళాను. అక్కడ మాకొక చిన్న ఇల్లుంది. దాన్ని అమ్మాలంటే అమ్మొచ్చు, అమ్మితే డబ్బు కూడా ఎక్కువ రాదు. అది దేనికి సరిపోదు సరికాదా ! వున్న వూళ్ళో అప్పుడప్పుడన్నా వచ్చి వుండే అవకాశాన్ని కూడా జారవిడుచుకున్నట్టు వుందన్న భావనతో అమ్మదల్చలేదు ఆ వూరి కొస్తే చిన్నప్పటి ఆటలు, పాటలు, దోస్తులు అన్నీ జ్ఞాపకం వస్తాయి. ఆ సెంటిమెంటుని నేను వదులుకోదలచు కోలేదు. అందుకే మా వూరినే మొదటి ప్రయత్నంగా ఎంచుకున్నాను.

మొదట మా వూరికి వెళ్ళి నా రెండు రూములు వుండటానికి యోగ్యంగా శుభ్రం చేయించుకున్నాను. ఎందుకంటే ఆ ఇల్లుని వదిలిచాలా రోజులయింది.

అందరూ నా దగ్గరకు వచ్చి ఏం ! ప్రకాశూ ! ఏం పనిమీద వచ్చావు. ఇల్లు బాగు చేయిస్తున్నావు. ఎన్ని రోజులుంటావేమిటి? లేక వ్యాపారం ఏమన్నా పెట్టదలిచావా? మరి బాగు చేయించి అమ్ముదామనుకుంటున్నావా? అని రకరకాల ప్రశ్నలు వేశారు. లేదు ! ఇల్లు అమ్మదల్చుకోలేదు. ఇక్కడ కొన్ని రోజులు వుందామనే వచ్చాను కొన్ని రోజులు ఉద్యోగానికి సెలవు పెట్టి వచ్చాను. అని చిరునవ్వుతో, ఓపికతో అడిగిన వారందరికి చెప్పాను.

అందరికీ అదోరకం అనుమానం. చిన్నగా వున్నప్పుడే, కాలేజీలు చదువుకుంటున్నప్పుడే వీడు అలా వుండండి, ఇలా వుండండి అని అది చెయ్యద్దు, ఇది చెయ్యాలి అని చెప్పేవాడు ఈసారి ఏం చేస్తాడు అని!

కాని పాపం వారికి తెలియదు నాలో మార్పు, పూర్వం నేను వాళ్ళకంటే ఎంతో అధికుణ్ణని, చదువుకున్న వాన్నని భావిస్తూ, వాళ్ళకు

ఏమీ తెలియదని, చెప్పినా అర్థం చేసుకోలేరని వాళ్ళంటే చిన్న చూపు వుండేది. కాని ఇప్పుడూ కాదు నేను వాళ్ళతో కలిసిపోయి ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలను కుంటున్నవాణ్ణి, వాళ్ళు మీద ప్రేమ, అభిమానం తప్పించి చిన్న చూపు లేదు.

నా కార్యక్రమంలో భాగంగా నేను సర్పంచ్ గారింటికి వెళ్ళాను అతనితో మాట్లాడి భవిష్యత్తు కార్యక్రమాలను భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించుకోవాలని నా ఉద్దేశ్యం. రండి! రండి! కూర్చోండి కాసిన మంచినీళ్ళు తీసుకు రారా వెంకయ్య ! అంటూ చెప్పండి సార్ ఇక్కడ మీ ఇల్లు బాగుచేయిస్తున్నారట మొన్న మన వాళ్ళు అంటున్నారు. ఇక్కడికి బదిలీ చేయించుకుంటున్నారా అని సాదర్ణంగా ప్రశ్నించారు.

నేను చెప్పాలనుకున్న విషయం అతను ఆమాట అనటంతో సులభమయింది.

సర్పంచ్‌గారూ! నేను మొన్న టౌనికి వెళ్ళాను అక్కడ మీటింగుకి హాజరయ్యాను. పర్యావరణ సమస్య గూర్చి అక్కడ చాలా మాట్లాడారు. దాన్ని గూర్చి నేను కొన్నికార్యక్రమాలు చేయదల్చుకున్నాను. మన వూరిలోనే ప్రారంభం చేద్దామనుకుంటున్నాను. దానికి మీ సహాకారం ఎంతైనా అవసరం వుంది. అన్నాను.

అవునాయ్యా! పేపర్లలో ఈ పర్యావరణం గూర్చి అప్పుడప్పుడు చదువుతున్నాను. మాకు అంత తెలియదనుకో అయినా ఎన్నో పనులతో తీరికెక్కడిది. నీవు చేస్తానంటే నేను కాదంటానా? ఏమి సహాయం కావాలో చెప్పు అన్నారు సర్పంచ్.

"మొదట వూరి పెద్ద మనుషలందరితో ఒక మీటింగు ఏర్పాటు చేద్దాము. దానిలో నేను మాట్లాడుతాను అందరమూ ఒకేసారి ఏమిచేయాలో ఆలోచించుకుందాము అన్నాను.

సరేనయ్యా !రేపు ఉదయం 11 గంIIలకు ఏర్పాటు చేసుకుందాము నీవు ఒక ఆహ్వాన పత్రము వ్రాయి నేను సంతకం పెడతాను. వెంకయ్యతో అందరి దగ్గరికి పంపించి సంతకాలు తీసుకుందాము అన్నారు.

ఇంక నా ఉద్యమం ఇప్పటినుండి మొదలు అని మనస్సులో అనుకుంటూ కాగితం కలం తీసుకున్నాను ఆహ్వాన పత్రం వ్రాద్దామని.

ఉదయం 10 గంIIలనుండి ఒక్కొక్కరే రావటం మొదలయింది. సర్పంచ్‌గారి చావిడ చాలా పెద్దగా వుంటుంది. అక్కడ ఒక పెద్ద జంబుకానా పరిచారు. వచ్చిన వారందరు ఊరి విషయాలు, ఏవో రాజకీయాలు రకరకాల విషయాలు మాట్లాడుకుంటున్నారు. దాదాపు పిలిచిన వారందరు 12 గంIIల కల్లా వచ్చారు. ఒకరిద్దరు ఏవో పనుల కార్ణంగా రాలేదు.

మీటింగు ప్రారంభమయింది.

మొదట సర్పంచ్‌గారు లేచి ఊరిపెద్దలారా ! మిత్రులారా మన ప్రకాశం సార పర్యావరణానికి సంబంధించిన కొన్ని విషయాలు చెపుతారట. మీరందరు ఓపికగా వినండి అంటే మొదటనే టాపిక్‌లోకి వచ్చేశారు.

అక్కడ ఎక్కువ చదువుకున్న వారు లేరు. అందరూ మాములుగానే చదువుకున్నారు. కాని చాలా అనుభవమున్న వ్యక్తులు.

" సర్పంచ్‌గారు ! మరియు ఊరిపెద్దలారా ! నమస్కారం మీ అందరికి ఒక ముఖ్యమైన విషయం తెలుపుదామనకుంటున్నాను. ముఖ్యంగా మన మందరము వ్యవసాయం మీద ఆధారపడిన వాళ్ళం, సకాలంలో వర్షాలు లేక అనావృష్టి వలన మునుపు పచ్చగా కల కలలాడుతుండిన మన పొలాలు రాను రాను బీళ్ళుగా మారుతున్నాయి. పోని వర్షాలు లేకపోయిన బోరింగు బావులన్నా వేసుకుని ఆ నీటితో పంటలు పండించుకుందామంటే చాలా లోతుకు వస్తే కాని నీరు అందటం లేదు. అంతేకాక చాలా బోరులు ఫెయిలు అవుతున్నాయి. పోని వర్షాలు పడ్డప్పుడు నీరు నిలువ వుంచుకుందామంటే మన చెరువు ఎక్కువ లోతు లేదు. ఒకటే చెదువుంది. ఇంక అక్కడక్కడ కుంటలు లేవు. దీనివల్ల విపరీతమైన ఎండలు మునపటి కాలంలో పల్లెలకి నీళ్ళకి, పాలు పెరుగుకి, కూరగాయలకి ఏం కొదువు వుండేది కాదు. ఇప్పుడది అక్షరాల తప్పుయింది.

పోని పట్టణాలకి వెళ్ళి వుందామా అంటే అక్కడ నీళ్ళు కరువే, ఏ ఇంటికి పోయినా నీళ్ళు వుండవు. నల్లాల మీద ఆధారపడాలి. కరంటు వుంటే వస్తాయి. లేకపోతే లేదు. ప్రొద్దున 2, 3 గంIIలు కనీసం నీళ్ళ దగ్గరే గడపాలి. అయినా వస్తాయన్న, సరిపోతాయన్న నమ్మకం లేదు. ఎవరింటికి కెళ్ళినా ఒకపూట అన్నమున్నా దొరుకుంతేమో కాని నీళ్ళు దొరుకుతాయన్న ఆశ లేదు. బోర్లు ఇంటికింటికి వస్తే ఎన్ని చోట్ల నీరుపడతాయి. దగ్గర దగ్గర ఇండ్లు, చుట్టు ప్రక్కల చిన్న, చిన్న పరిశ్రములు అవి వదిలే కాలుష్యం, కాలుష్యపూరితమైన నీరు, ఫ్యాక్టరీలలో నుండి వచ్చే పొగ, రసాయనాలతో కూడిన దుర్గంధపూరితమైన, పనికిరాని నీరు, అనేక రోగాలు అస్తమా, ఎలర్జీ, ఊపిరితిత్తులకి సంబంధించిన వ్యాదులు, ఎగ్జిమా ఇవన్నీ.

కనుక పల్లెలో వుండే సమస్యలు పల్లెలవి. పట్టణాలలో వుండే సమస్యలు పట్టణాలవి. ఇంక అడవులు చూద్దామా అంటే వంటచెరుకుకి నరికే చెట్లు తక్కువ. పెద్ద పెద్ద కాంట్రాక్టర్లు లక్షల కోట్లు ఆర్జించటానికి, వ్యాపారం చేయటానికి చెట్లను విపరీతంగా నరకటం, విపరీతంగా చెట్లును కొట్టేయడం వలన అడవులు దట్టంగా లేకపోవటం, అడవి జంతువుల దప్పిక, ఆహారానికి ఊళ్ళ మీద పడిపోవటం, వాటిని కూడా వ్యాపారులు డబ్బులకోసం, విదేశాలకు ఎగుమతి చేసి సంపాదించటం కోసం చంపి వాటి చర్మాలు, విలువయిన దంతాలు, కొమ్ములు పట్టుకెళ్ళటం దానివలన అనేక రకాల జంతువులు, పక్షులు నాశనమవుతున్నాయి. జాతులు అంతరించిపోతున్నాయి. పర్యావరణ సమతుల్యం తరిగి పోతుంది. ఓజోను పొర, సూర్యకిరణాలు సూటిగా పడకుండా ఆపే పొరకి చిల్లులు పడుతున్నాయి. అప్పుడు మనగతి ఏమవుతుంది. అని అనర్గళంగా ఒక గంట సేపు సాధ్యమైనంతవరకు వాళ్ళకి అర్థమయ్యేరీతిలో చెప్పాను.

అందరూ మౌనంగా, శ్రద్ధగా విన్నారు.

సరే ! ప్రకాశము. నీవేమంటావు మనం ఏం చేద్దామని, అదికూడా నీవు చెపితేనే బాగుంటుంది అన్నారు.

మనం అందరము సభ్యులుగా ఒక సంఘంగా తయారవుదాము. ఒక రోజు వూరి వాళ్ళందరితో కూడా మీటింగు పెట్టుకుందాము. ఎవరికి వీలయిన రీతిలో వాళ్ళు తమ ప్రక్కవాళ్ళకి, తెలిసిన వాళ్ళకి నచ్చచెప్పే ప్రయత్నం చెద్దాము. దానికి అధ్యక్షులుగా సర్పంచ్‌గారు వుంటారు అన్నాను.

"అబ్బో ! ఇప్పటికే నాకు చాలా పనులున్నాయి. అన్నీ నీవే చూసుకో ఎప్పుడైనా సహాయం చేయమంటే అందరము చేస్తాం. అవన్నీ నీకే తెలుసు " అంటూ సర్పంచ్‌గారు కాదు, అందరూ నామీదే బాధ్యత పెట్టారు.

సరే ! ముందు ఈ ఎండాకాలంలో మన చెరువులు ఇంకా లోతుగా త్రవ్వుకుందాము అదే మట్టితో చెరువు కట్ట కట్టుకుందాము. ఇదీ కాక ఇంకో ప్రక్క రెండు కుంటలు త్రవ్వుకుందాము ఒకటి పశువులు త్రాగటానికి, ఇంకోకటి ఇంకేమన్నా అవసరాలకి, దీనిని అందరూ స్వచ్ఛందంగా సేవ చేయాలి. కూలీలకు కూలి ఇద్దాము. ఎందుకంటే వారికి అదే ఆధారము కాబట్టి. వున్న వాళ్ళందరూ చందాలు వసూలు చేసి దాని జమా ఖర్చులకి ఒకరి అధ్యక్షతన ఒక కమిటీ వేద్దాము అంటుండగానే ఒకరు "ఇది అయ్యే పనేనా ఎన్ని రోజులు పడుతుందో, ఎంత ఖర్చు అవుతుందో ఏమో!" అని అనుమానాలు వెలిబుచ్చారు.

ఆలస్యం అవుతుందేమోకాని అసాద్యం కాదు. మన రోడ్లను మంచిగా చేసుకోవడానికి ప్రభుత్వాన్ని డబ్బులడుగుదాము. అట్లానే ఒక పోస్టాఫీసు అడుగుదాము అన్నాను.

మరి బాగానే వుంది. నీవేమో వుద్యోగం చేసుకునే వూర్లో వుంటావు. ఈడ రెండు రోజులు పని మొదలు పెట్టించి పోతావు. ఇక్కడ నీవు మళ్ళీ వచ్చేవరకు ఎవరు చూసుకోవాలాపని అని సందేహం వెలిబుచ్చారు.

"దానికి- ఇప్పుడయితే లీవు పెట్టాను. ఒక నెల తర్వాత ఎండాకాలం సెలవులున్నాయి. తర్వాత చూసుకుందాము. అవసరమయితే ఉద్యోగమే వదిలేస్తా" అన్నాను.

ఎక్కడ వాళ్ళక్కడ మౌనం వహించారు.

" ఇతను ఉద్యోగం వదిలేసి వచ్చి పనిచేస్తానంటున్నాడు అంటే అదేదో ముఖ్యమైన విషయమే నన్నమాట. నువ్వెప్పుడు ఏమిచెపితే అదిచేస్తాం". అంటూ సర్పంచ్ మీటింగుని ముగించాడు.

ఇంతలో పేపర్లలో "ప్లేగు" వ్యాధితో నిండిపోయిన సూరత్, గుజరాత్ లో ప్రారంభమయిన ప్లేగు, దీనిని అరికట్టాలి లేకపోతే అతి త్వరలోనే ఊర్లన్నీ తుడిచిపెట్టుకుపోతాయి. ప్లేగు వ్యాధికి మందులేదు. రాకుండా ముందే అరికట్టాలి, ఎక్కడైనా ఏమీకారణం లేకుండా ఎలుకలు చచ్చిపోతున్నాయా, ప్రభుత్వానికి తెల్పండి. వాటినుండి ప్లేగు వ్యాపిస్తుంది, ఒక రోగినుండి ఇంకొక రోగికి అతి త్వరగా వ్యాపిస్తుంది, మీరు మీఇంట్లో ఎలుకలు చేరకుండా మీ ఇళ్ళు, వాకిళ్ళు, రోడ్లు శుభ్రంగా వుంచుకోండి. చెత్త ఎక్కడపడితే అక్కడ పోయకండి, పేరుకు పోయిన చెత్తని యుద్ధ ప్రాతిపదికపై తొలగిస్తున్న మునిసిపాలిటీ, ప్రజలను, ప్రభుత్వాన్ని శుభ్రత పట్ల అలసత్వ చేయకుండా చేసేందుకు చీపురు పట్టిన గవర్నరు, సూరత్‌నుండి వచ్చిన బట్టల వ్యాపారులను పరీక్షించి రానివ్వండి. సూరత్‌లో ఒకేసారి పడిపోయిన బట్టల వ్యాపారం, ఇలా ప్రతిరోజు పేపర్లలో ఉద్రిక్తతను పెంచి, మానసిక అశాంతికి గురిచేసే వార్తలు.

మావూరు అట్టుడికినట్లు వుడికి పోయింది. భయం ! ఒకటే భయం ఏంచేద్దాం ! ఏంచేద్దాం ప్రకాశము, మనం ఎక్కడకు వెళదాం అని ఒకటే భాదతో కూడిన ప్రశ్నలు.

ఆరోజు అందరము సమావేశంఅయి ఇది మనం చేసుకోవాల్సిన కార్యక్రమం, మనం భయపడి మరో ఊరుపోతే అక్కడ ఈ భయముండదని నమ్మకమేమిటి మనం ఎప్పుడు వూరు బాగుచేసుకోవాలన్నది ఇప్పుడే ప్రారంభిద్దాం. రేపటినుండి పది మంది యువతీ యువకులు, నలుగురైదుగురు పెద్దమనుషులు, పదిమంది ఆడావాళ్ళు ఒక జట్టుగా విడిపోయి ఒకో రోడ్డుని శుభ్రపరచుకుందాం. ఆ చెత్తని పోయటానికి ఒక గుంట త్రవ్వి అందులో వేసి కాల్చేద్దాం. మళ్ళీ రోడ్డు అశుభ్రం కాకుండా అందరమూ కాపాడుకుందాం. నేరం చేసి దాన్ని ఇంకొకరి మీద వెయ్యద్దు. ఇది ఎవరి కోసమో, లేక వూరి కోసమో చేస్తున్నది కాదు. మన ప్రాణాల కోసం, మన భార్య పిల్లల కోసం చేస్తున్నాం. దీనివల్ల మనం ఒక్క ప్లేగు వ్యాధికి కాదు, మరే వ్యాధికి భయపడాల్సిన అవసరం లేదు. అని అనుకుని మా కార్యక్రమాన్ని సామూహికంగా మొదలుపెట్టాం.

అందరం కల్సి 3 రోజులలో మా వూరిని శుభ్రం చేసుకుని అద్దంలా తయారు చేసుకున్నాం. ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు పనులతో ఒకరి నొకరు పలుకరించుకోవటానికి తీరిక లేకపోయినా నవ్వుతో మా సంతోషాన్ని వ్యక్త పరచుకుంటున్నాం. రోజు సాయంత్రం పనిని సమీక్షించుకోవటం, మరుసటి రోజు పనిని నిర్ణయించుకుని అందరమూ విడిపోవటం.

ప్రకాశము ! నీవు లేకపోతే మేమేమయి పోయే వాళ్ళమో ! నీవు ఏదన్నా ఆలోచించి చెపుతావు. ఇంక ఏమి చెద్దాము? చెరువుని ఎప్పుడు త్రవ్వుకుందాం, కుంటలు ఎప్పుడు త్రవ్వుకుందాము, రకరకాల చర్చలు అందరికి ఉత్సాహం ఇంక మనం చెయ్యాల్సినది ఎంతో వుంది అనుకోవటం.

ఆదర్శగ్రామం, ప్రజలే తీర్చిదిద్దుకున్న గ్రామం, ప్లేగుని మైళ్ళ దూరంలో వుంచిన గ్రామం, ప్రకాశం సార్ సారధి, ఇలా రకరకాలుగా పేపర్లలో రావటం ఆరంభించింది. మేము అవేమి పట్టించుకోకుండా మా పనులు మేము చేసుకుపోతున్నాం. ప్లేగు తిరుగుముఖం పట్టింది. భయం తగ్గింది. అయినా మేము మావూరిని అలాగే శుభ్రంగా వుంచుకున్నాం.

ఇంక చెరువుని ఇంక లోతుగా త్రవ్వే కార్యక్రమం మొదలయింది. నేను ఇద్దరు ముగ్గురము గట్టుమీద నిలబడి పై వైపునుండి మొదలు పెట్టాలా, ఎంత త్రవ్వాలా అన్న విషయం మాట్లాడుకుంటున్నాం.

ఇంతలో దూరం నుండి ముగ్గురు యువకులు, మా సర్పంచుగారి పనివాడు వెంకయ్యను తీసుకుని ఇటే రావటం చూసాను.

'ఎవరబ్బా' అని ఆలోచిస్తుండగానే వారు దగ్గరకు వచ్చారు.

'సార్ మీకోసం వీళ్ళు వచ్చింద్రు సార్' అని వెంకయ్య నాతో చెప్పి త్రవ్వకం మొదలు పెడుతున్న వాళ్ళతో కలిసాడు.

'నమస్తే ' ! అని వారితో కరచాలం చేసాను.

మీరేనా ! ప్రకాశ్ గారూ మేము పత్రికా విలేఖరులం మీతో మాట్లాడుదామని వచ్చాము అన్నారు.

సరే ! రండి కూర్చుద్దాం అంటూ అక్కడే గట్టుమీద కూర్చున్నాం.

సార్ మీరు చేపట్టిన ఉద్యమం ఏమిటి? మిమ్మల్ని ప్రేరేపించిన అంశాలు ఏమిటి? అని అడిగారు.

నా అభిప్రాయాలు, ఉద్దేశ్యాలు చెప్పాను.

మీరు ఈ ఉద్యమాన్ని మీ ఊరు ఆదర్శంగా తయారయిన తర్వాత మానేద్దామనుకుంటున్నారా?

లేదు ! ఈ వూరికే కాక అనేక వూర్లకు, టౌన్‌కి అవసరమయితే రాజధానికి కూడా విస్తరింపచేద్దామనుకుంటున్నాం. అక్కడ పర్యావరణ పరిరక్షణ కోసం పనిచేసే సంస్థలతో కలిసి పనిచేస్తాం. వాళ్ళ సలహాలు పాటిస్తాం. దానిలో భాగంగానే నిధుల కోసం ప్రభుత్వాలకి, గ్రామ, మండలాలలో, జిల్లా, రాష్ట్ర రాజధానులలో కూడా పోరాడుతూ కార్మాగార యాజమాన్యాలతో కూడా పోరాడుతాం. రాజీ ప్రసక్తి లేదు అన్నాను.

"మరి మీరు ఉపాధ్యాయునిగా ఉద్యోగం చేస్తున్నారు కదా ! అవి మీకు అడ్డుకదా ! దానికి మీరు న్యాయం చేయలేరు కదా?

అవును నా ఉద్యమం కోసం ఉద్యోగాన్ని వదిలివేస్తాను. ఇంకా ఎవరైనా ఈ ఆశయాల కోసం వారి ఉద్యోగాలను వదిలివేస్తాం అన్న వారిని చేర్చుకుంటాం లేదా పార్ట్‌టైమ్‌గా, తీరిక వేళలలో చేదోడు, వాదోడుగా వుంటాం అన్నవారిని కూడా కలుపుకుంటాం. ఎవరు ఏ మేరకు పనిచేస్తే ఆ మేరకు పనిచేయించుకుంటాం అన్నాను.

మీరు మీ వూళ్లో ప్లేగు వ్యాధిని నిరోధించటానికి, వూరిని శుభ్రంగా చేసుకోవటానికి ఎంతో కృషి చేసారట కదా ! మీ వూరిని అందరూ ఆదర్శంగ్రామం అంటున్నారు. మీరెలా ఫీలు అవుతున్నారు.

"ఇది నేను ఒక్కడ్నీ చేసింది కాదు. ప్రజలందరి కృషి, అందరం కల్సి ఆదర్శంగా చేసుకున్నాం అన్నాను" చిరునవ్వుతో.

"ఇంకొక చివరి ప్రశ్న సార్ ! మీరు ఏ పార్టీ అధ్వర్యంలో పని చేస్తున్నారు మీ వెనుక ఏదైనా విప్లవ పార్టీ వుందా"? అని సూటి ప్రశ్న అడిగారు.

" మాకు ఏ పార్టీతో సంబంధం లేదు. మాది ప్రజల పార్టీ, ఎవరు ప్రజలకోసం కృషి చేస్తారో వాళ్ళతో కలుస్తాం. దానికి అవసరమయితే రైతు, కార్మిక పోరాటాలను, మహిళ విద్యార్థి పోరాటాలను సమర్థిస్తాం. మా పరిధి మేరకు మేము వాళ్ళతో కలుస్తాం" అన్నాను. ఇలా ఇంటర్వ్యూ ఒక గంటసేపు సాగింది.

" ఇంక వస్తాం సార్ ! మీ కృషి మా జర్నలిస్టుల తరపున మేము అభినందిస్తున్నాం. ఈ ఉద్యమం విజయవంతంగా కొనసాగాలని కోరుకుంటున్నాం. అని లేచి నిలబడి శెలవు తీసుకున్నారు.

ఇంతేనా ! మా గ్రామం క్రిందవున్న బంజరు భూమిని అందరము సాగుచేసి ఫలితాన్ని అందరము పంచుకునే వాళ్ళం. అందరము కష్టపడతాం. ఇలా నాఆశలు ఎన్నో, ఎన్నెన్నో ....

నా ఆశయాలు సఫలమై ప్రపంచం అంతా సస్యశ్యామలంగా ఎప్పుడు మారుతుందా, దీనికి నా జీవితకాలం సరిపోతుందా... అని ఆలోచిస్తూ నేను చెరువులు త్రవ్విన మట్టిని ఎత్తి పోద్దామనుకుంటూ లేచి నిలబడ్డాను.

"సమానత్వం; అభివృద్ధి, శాంతి" ఎజెండాగా 95 సెప్టెంబరు 4 నుండి 15 వరకు

# బీజింగ్‌లో అంతర్జాతీయ మహిళా సదస్సు

- యన్. వి. రాఘవయ్య

ప్రపంచంలో సగం జనాభాగా ఉన్న మహిళల స్థితిగతులపైన, అభివృద్ధిపైన సమీక్షజరిపి భవిష్యత్ కార్యాచరణ పథకాన్ని రూపొందించుకొని, దాని అమలుకు చైనా రాజధాని బీజింగ్‌లో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో 183 సభ్యదేశాలకు సంబంధించి 25 వేల మందికి పైగా ప్రతినిధులు సెప్టెంబరు 4 నుండి 15 వరకు అంతర్జాతీయ నాల్గవ మహిళా సదస్సులో పాల్గొంటున్నారు. మారుతున్న ప్రపంచ ఆర్థిక, రాజకీయ, సాంఘిక పరిస్థితుల్లో ప్రపంచ మహిళా సదస్సుకు అత్యంత ప్రాధాన్యత ఉంది. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మహిళా సదస్సుకు సమాంతరంగా ప్రభుత్వేతర సంఘాల నివేదిక (ఎన్.జి.వో ఫోరం) పక్షాన మరో 25 వేలమంది ప్రతినిధులు బీజింగ్‌కు 60 కి.మీ దూరంలో ఒక వారం ముందునుండే సమాంతర సదస్సు నిర్వహిస్తు సమానత్వం, అభివృద్ధి, శాంతి ఎజెండాగా సదస్సు నిర్వహణలో వివిధ కీలకాంశాలు. వున్నాయి. ప్రభుత్వాధినేతల ఆలోచనలను ప్రభావితం చేయటానికి సదస్సు లక్ష్య ప్రకటనను, కార్యాచరణను పదును పెట్టటానికి ఎన్.జి.వో. ఫోరం సమాంతర సదస్సు, ప్రపంచ నలుమూలలనుండి తరలి వెళ్ళిన అశేష మహిళా జనం దీక్షబూనాయి.

## ప్రపంచ మహిళాస్థితిగతులపై మానవ అభివృద్ధి నివేదిక (హెచ్.డి.అర్) ఏంచేప్తుంది?

1990లో ఐక్యరాజ్యసమితి అభివృద్ధి పథకం (యు.ఎన్.డి.పి.) మానవ అభివృద్ధి నివేదికను వెలువరించిన తదుపరి 5 సంవత్సరాలకు ఈ సంవత్సరం యిటీవలననే తన నివేదిక (హెచ్.డి.అర్.) ను వెలువరించింది. ఈ నివేదికలో ప్రపంచ మహిళల స్థితిగతులపై వివరంగా సంఖ్యాపరమైన వివరాలతోపాటు విశ్లేషణ కూడా యివ్వబడింది. మానవ అభివృద్ధి నివేదిక ప్రత్యేకత ఏమిటంటే వివిధ దేశాల పారిశ్రామిక, ఆర్థిక పరిస్థితులు, అభివృద్ధి, క్షీణతలను పేర్కనటమే గాకుండా ఆయాదేశాల్లోని మానవ అభివృద్ధి, జీవన ప్రమాణాలు, పేదరికం వెలుగులో 160 దేశాల్లోని ప్రభుత్వాలు విజయాల, అపజయాలను మానవ అభివృద్ధి సూచిక (హెచ్.డి.ఐ.) తో తెల్పటం జరిగింది. వివిధ దేశాల పారిశ్రామిక అభివృద్ధి, మానవ వనరుల అభివృద్ధి, ప్రజల జీవన స్థితిగతుల మెరుగుదల విషయాలు అభివృద్ధి పరంగా తులనాత్మక పరిశీలనకు వినియోగ పడ్డాయి. ఈ సారి యు.ఎన్.డి.పి. నివేదికలో స్త్రీలకు పురుషులతో ఏమేరకు సమానత్వం వివిధ దేశాల ప్రభుత్వాలు సాధించాయో వివరాలు యివ్వబడినాయి. గత రెండు దశాబ్దాల కాలంలో ప్రపంచ వ్యాప్తితంగా మహిళల ఆరోగ్యం, విద్య అభివృద్ధికి గతం కంటె మెరుగైన ఫలితాలు సాధించినప్పటికి, ఆశించిన మేరకు అవసరమైన మేరకు అదిజరగలేదని స్త్రీల పట్ల వివిక్షత, అసమానత్వం, వ్యవస్థాగతమైన హింస, పేదరిక భారం యధాతధంగానే కొనసాగుతున్నట్లు కొన్ని చోట్ల వివిధ సందర్భాల్లో తీవ్రమైనాయని కూడా అభిప్రాయపడింది. ప్రపంచ పేదరికంలో 70 శాతం బాధితులు మహిళలేనని నివేదిక స్పష్టం చేసింది. పురుషుల కంటే స్త్రీలు అధిక నిరుద్యోగ సమస్యను, తక్కువ వేతనాలను, నిర్మాణయుత పదవుల్లో లేకపోవటం మొదలైనవి మహిళలు ఎదుర్కొంటున్నట్లు నివేదిక తెల్పింది. దాదాపు 130 దేశాల్లో పురుషుల స్త్రీల మధ్య అంతరం, వివక్ష పెరిగినట్లు లింగసంబంధిత అభివృద్ధి సూచిక (Gender related Development Index - GDI) తెలియ జేసింది. GDI రెండు విషయాలను స్పష్టం చేసింది. ఒకటి, పురుషులతో సమానంగా స్త్రీలు ఆర్థిక స్వాలంబన, సమానత్వం కలిగిలేరు. రెండు, కొన్ని దేశాలు తమ మానవ అభివృద్ధిస్థాయి కంటె ఎక్కువ అవకాశాలు మహిళలకు కలిగించటం, ఎక్కువ దేశాలు మహిళలకు ప్రత్యేక అవకాశాలు కలిగించటం పట్ల నిర్లక్ష్యంగా, బాధ్యతారహితంగా వ్యవహరించటం, 174 దేశాల్లో భారతదేశం తలసరి ఆదాయం విషయంలో 141వ స్థానంలో, హెచ్.డి.ఐ. విషయంలో 134వ స్థానంలో, లింగసంబంధిత అభివృద్ధి సూచిక జి.డి.ఐ. విషయంలో 99వ స్థానంలో ఉండటం విచారకరం. మానవ అభివృద్ధి వరంగా పోల్చిచూసుకుంటే భారత దేశంలో లింగవివక్ష తీవ్రంగా ఉందని నివేదిక వెల్లడించింది.

## అంతర్జాతీయ మహిళా సదస్సు చారిత్రక నేపధ్యం :

1975వ సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అంతర్జాతీయ మహిళా సంవత్సరంగా ప్రకటించింది. 1975 జూన్ 16 నుండి జులై 2 వరకు స్త్రీల స్థాయి హోదాల గురించి వివిధ దేశాల మధ్య చర్చ మెక్సికో నగరంలో జరిగింది. ఆ సదస్సులో సమానత్వం, అభివృద్ధి, శాంతి ఎజెండాగా కార్యక్రమం తీసుకోవటం జరిగింది. 1975 అక్టోబర్‌లో ఐ.రా.స. 1976 న్నుండి 85 వరకు పదిసంవత్సరాలను మహిళా దశాబ్దంగా ప్రకటించింది. 1980 జులై 14-29 తేదీలలో కోపెన్‌హెగ్‌న్‌లో సమానత్వం, అభివృద్ధి, శాంతి, విద్య, ఉద్యోగం, ఆరోగ్యం మొ॥ అంశాలను ఎజెండాగా తీసుకోవటం జరిగింది. 198 జులై 15-26 తేదీల్లో నైరోబీలో ప్రపంచ సదస్సు జరిపి పది సంవత్సరాలల్లో జరిగిన కార్యక్రమాలను సమీక్షించి 2000వ సంవత్సరం నాటికి స్త్రీల అభివృద్ధి కోసం ముందు చూపుతో వ్యూహాలు అనే డాక్యుమెంటును వెలువరించింది. ఈ అంతర్జాతీయ సదస్సులన్నింటికి సమాంతరంగా ఎన్.జి.వో. ఫోరం తన సదస్సులను నిర్వహించి ఐ.రా.స. లో చర్చకు రాని అనేక విషయాలను చర్చించింది. ఈ చర్చల ద్వారా మహిళా ఉద్యమ దృక్పదానికి బలమైన అంతర్జాతీయ వేదికను ఎన్.జి.వో. ఫోరం ఏర్పరచింది. గత మూడు అంతర్జాతీయ మహిళా సదస్సులు ఏం సాధించాయి అనే దానిపై అనేక భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నప్పటికిని మహిళా జనజీవన సమస్యలు, పరిష్కారంపట్ల జనాభిప్రాయం అనుకూలతను ప్రభుత్వ విధానాలపై గణనీయ ప్రభావాన్ని చూపాయి. ఉద్యమాల ద్వారానే ఎవరైనా ఏమైనా సాధించగలరనటంలో సందేహం లేదు.

## బీజింగ్‌సదస్సు సన్నాహక కృషి-కార్యాచరణనివేదిక :

ప్రస్తుత బీజింగ్ సదస్సు సన్నాహక ఏర్పాట్లు రెండేళ్ళ ముందునుంచే ప్రారంభమయ్యాయి. మొత్తం ప్రపంచాన్ని నాలుగు ప్రాంతాలుగా విభజించి అక్కడ ప్రాంతీయ కమిటీలను ఏర్పరచి వాటి ద్వారా కొన్ని విషయాలను ముందే చర్చించి ఒక అవగాహనకు వచ్చే ప్రయత్నం చేసింది. మన దేశంగల ఆసియా పసిఫిక్ ప్రాంత సమావేశం గత సం॥ బ్యాంకాక్‌లో జరిగింది.

1993 మార్చిలో ఐక్యరాజ్యసమితి స్త్రీల స్థాయికమిటీ పేరిట ఒక సన్నాహక సంఘం ఏర్పడి మొదటి సమావేశం జరిపింది. రోజురోజుకే స్త్రీల పరంగా పెరుగుతున్న దరిద్రం, జాతీయ అభివృద్ధి పథకాలలో స్త్రీల అభివృద్ధిని కలగలపటం పట్ల శాంతి సాధనాలలో స్త్రీల పాత్ర మొదలైన విషయాలు చర్చించటం జరిగింది. 1994 జనవరి నెలలో ఒకసారి మార్చినెలలో మరోసారి సమావేశమై-సమాన శ్రమకు సమానవేతనం, నగరాల్లో స్త్రీల సమస్యలు, స్త్రీల ఆరోగ్యం, స్త్రీల వలస పోవాల్సి రావడం, కుటుంబ హింస, సమాజంలో స్త్రీలపై జరిగే హింస, కుటుంబ హింస వీటి గురించి చర్చించారు. ఇదే సమావేశంలో పదకొండు కీకాంశాలను గుర్తించటం జరిగింది అవిః పేదరికం, విద్య, ఆరోగ్యం, మహిళలపై హింస, సాయుధ ఘర్షణలు, ఆర్థిక రంగం, రాజకీయాల్లో భాగస్వామ్యం, లోపభూయిష్ట యంత్రాంగం, మానవ హక్కులు, ప్రచార సాధనాలు,